
# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్ధిపేట
సోమవారం 20 జనవరి 2025


## హుస్నాబాద్, అక్కన్నపేట్ మండలాల్లో
### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



- ✦ కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవ సభ
- ✦ పర్యాటక కేంద్రంగా మహాసముద్రం గండి
- ✦ 10 కోట్లతో అభివృద్ధి ప్రతిపాదనలు : రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 4లో

## విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో
### నాసిరకం పనులు చేర్పడితే కఠిన చర్యలు
### : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి



- అందోల్లోని ప్రభుత్వ విద్యా సంస్థలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి.
- విద్య సంస్థల్లో విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి.
- వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతుంది విద్యార్థులు మరింత శ్రద్ధగా చదువుకోవాలి.
- నియోజకవర్గంలోని విద్యాసంస్థల్లో మాడ్రన్ కిచెన్ లు, డైనింగ్ హాల్ ల నిర్మాణం పనులు.

మిగతా 8లో

## కార్యకర్తలను పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి



నిజాంపేట మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల గ్రామ కార్యకర్తలు జల దుర్గయ్య సాయిలు దుర్గయ్య పిఎసిఎస్ వైస్ చెర్మన్ రవి కి కొద్దిరోజులుగా అనారోగ్యంతో చికిత్సలు పొంది కోలుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి వారికి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి అండగా ఉంటామని అధైర్య పడొద్దు అని చెప్పినా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ ఎంపిటిసి లింగరెడ్డి రాధాకిషన్ కిష్టయ్య బేత్తయ్య కృష్ణ మాజీ సర్పంచ్ సచి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : జగద్గురు నరేంద్ర చారి మహారాజు ట్రస్ట్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సంస్థలు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్క్ ర్ శంకర్ ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ వెరిఫికేషన్ పకడ్బందీగా జరుగుతుంది..
### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్



కౌడిపల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఫీల్డ్ వెరిఫికేషన్ పకడ్బందీగా జరుగుతుందని అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం కౌడిపల్లి లో పర్యటించి రైతు భరోసా మరియు రేషన్ కార్డుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. రైతులు మరియు పథకాల లబ్ధిదారులు ఈ ప్రక్రియ ద్వారా తమకు అందే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్, కార్యదర్శి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు కీర్తి పురస్కారానికి ఎంపికైన కవి, జర్నలిస్టు మోటూరి నారాయణ రావు



చందానగర్,మేజర్ న్యూస్ : తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కవి, జర్నలిస్టు డాక్టర్ మోటూరి నారాయణ రావు తెలుగు కీర్తి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఛైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమీ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి ఒక ప్రకటనలో తెలిపారు . తెలుగు భాషా , సంస్కృతి, తెలుగు వైభవం , తెలుగు సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా పనిచేస్తూ.. సాహిత్య, సామాజిక సేవా ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళా వేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ,బుక్ ఆఫ్ రికార్డ్స , వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన విజయవాడలో శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కళా వేదికపై జరిగే జాతీయ సమావేశంలో తెలుగు కీర్తి పురస్కారం అందుకోనుండటంపై కవి మోటూరి నారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకమైన తెలుగు కీర్తి ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఛైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమీ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి సరఫరాలో సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తాగు నీటి సరఫరాలో నెలకొన్న సమస్యల పరిష్కారా నికి తగు చర్యలు తీసుకుంటానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని జవహర్ నగర్ లో గత కొద్ది రోజులుగా లో-ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతుండ టంతో తాము తీవ్ర ఇబ్బందు లు పడుతున్నామని ఈ సమస్యను పరిష్క రించాలని స్థానికులు, కార్పొరేటర్ కు మొర పెట్టుకున్నారు.దీనికి స్పందించిన కార్పొరేటర్, వెంటనే ఈ సమస్యను జలమండలి అధికా రుల దృష్టికి తీసుకెళ్లారు.ఆదివారం జవహర్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్, జలమండలి సిబ్బంది చేత వాల్ ఏర్పాటు చేయించారు. తమ కాలనీలో నీటి సమస్య ను పరిష్కరించినందుకు కాలనీవాసులు, కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సొసైటీ అధ్య క్షుడు నారాయణ, సెక్రటరీ జాన్, ఉపాధ్యక్షు లు కాశీరెడ్డి, ట్రెజరర్ ముత్యం రెడ్డి,



మెంబర్స్ శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, జగన్ మోహన్ రెడ్డి, భాస్కర్, మల్లేష్ గౌడ్, బాలకిషన్, మాధవి, లక్ష్మి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# పాత సామాను పేరుతో లక్షల్లో సంపాదిస్తూ..ప్రభుత్వ పన్నుకు ఎగనామం..!


- ఆమనగల్లు పట్టణంలో ఎలాంటి అనుముతులు లేకున్నా విచ్చలవిడిగా స్క్రాప్ దుకాణాలు
- పాత సామాను ముసుగులో లక్షల రూపాయల జీరోదందా కొనసాగుతున్నా అతీగతిలేని అధికారులు
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి సుంకం కట్టకుండానే కోట్లు గడిస్తున్న వ్యాపారులు
- సంబంధితశాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి జీరో దందాను అరికట్టాలంటున్న స్థానికులు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 19): పట్టించుకునేవారు కరువై ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో పాతసామాను కొనుగోలు దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. కాగా ప్రధాన రహదారుల పక్కన, నిర్మానుష్యప్రాంతాల్లో ఏర్పాటుచేసుకుంటున్నారు. ప్రభుత్వానికి ఒక్కపైసా కూడ పన్ను చెల్లించకుండానే జీరో దందా నిర్వహస్తూ కొందరు స్క్రాప్ దుకాణదారులు యేటా లక్షల రూపాయలు వెనుకేసుకుంటున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఒకటి రెండు అనుమతి పొందిన దుకాణాలు మినహా చాలచోట్ల విచ్చలవిడిగా వెలిసిన ఈ దుకాణాలలో పాత ఇనుపసామానుతో పాటు ఖాళీ సీసాలు, పేపర్ ఇతర చెడిపోయిన ప్లాస్టిక్, ఇనుము, ఫైబర్ వస్తువులను నామమాత్రపు ధరలకు కొనుగోలు చేస్తూ వారానికోమారు లారీలు, డిసిఎంల ద్వారా హైద్రాబాద్‌కు తరలించి హోల్‌సెల్‌గా ఎక్కువ ధరలకు విక్రయిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల మండలంలోని కొన్ని షాపుల నిర్వాహకులు ఒక వాహనం స్క్రాప్‌లోడ్‌ను తరలించి లక్షల రూపాయలు ఆర్జించినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి పన్నులు చెల్లించకుండానే, ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతి పొందకుండానే పాత ఇనుప సామాను ముసుగులో కొనసాగుతున్న చీకటి దందాను అరికట్టాల్సిన సంబంధితశాఖల అధికారుల తనిఖీలు ఆమనగల్లులో మచ్చుకైనా కానరావడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ అనుమతి లేకుండ కొనసాగుతున్న స్క్రాప్ దుకాణాలను మూసివేయించేలా చర్యలు చేపట్టాలని ఆమనగల్లు మండల ప్రజలు కోరుతున్నారు.

## వేసవి శిక్షణా శిబిరాల కరపత్రాలు ఆవిష్కరణ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 19): వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమిల సంయుక్త ఆధ్వర్యంలో 8 జిల్లాలో నిర్వహించనున్న 30 వేసవి శిక్షణా శిబిరాలకు సంబంధించి రూపొందించిన ప్రచార కరపత్రాలు, వాల్‌పోస్టర్లను శనివారం త్రిదండి చిన్న జీయర్‌స్వామి చేతులమీదుగా ఆవిష్కరించినట్లు శృతిలయ కల్చరల్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు దార్ల చిత్తరంజన్‌దాస్ తెలిపారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణా శిబిరాల నిర్వహణగురించి చిన్నజీయర్ స్వామికి వివరించడంతో అభినందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ జనరల్ సెక్రెటరీ వనం విజయ్ కుమార్, జోనల్ ఇన్‌చార్జ్‌లు శ్రీరామ్, జంగయ్య, రాజేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారని చిత్తరంజన్‌దాస్ తెలిపారు.

## ఎదిర గ్రామంలో అక్రమ మద్యం పట్టివేత

జిల్లేడు చౌదరిగూడ,జనవరి19(మేజర్ న్యూస్): మండల పరిధిలోని ఎదిర గ్రామంలో అక్రమ మద్యం పట్టివేసినట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు. గ్రామానికి చెందిన ఈడిగి సుధాకర్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం నిలువ పెట్టినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం రాత్రి దాడి చేసి మద్యం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. 132 బీర్లు, 9 విస్కీ బాటిళ్ళు, 109 లీటర్ల మద్యం స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు. మద్యం విలువ రూ. 47 వేల విలువ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపుల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగడం వల్ల అలజడులు జరుగుతున్నాయని అన్నారు. బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేలుడు పదార్థాలు నిల్వవుంచిన మైన్స్ సూపర్‌వైజర్ అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు

కడ్తాల్ మండలం చల్లంపల్లి శివారులోని సర్వే నెంబర్ 82లోని మైన్స్ లో ఎలాంటి అనుమతి లేకుండ 13 కట్టల డిటోనేటర్లు నిల్వ వుంచిన మైన్స్ సూపర్‌వైజర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

# తిరుమల నగర్ కాలనీలో నూతన కమిటీ ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 19): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని తిరుమల నగర్ కాలనీ అసోసియేషన్ ఫేస్ 1ఏ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కాలనీ గౌరవ అధ్యక్షులు ఆగమయ్య, అధ్యక్షులు యాసాని రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి నరసింహ, జనరల్ సెక్రెటరీ ఎన్ శ్రీనివాసచారి, కోశాధికారి వై వెంకట్ గౌడు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భాస్కర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ టి. కిరణ్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సైదుల్ యాదవ్, పాండు నాయక్, దయాకర్ రెడ్డి, అంబేద్కర్, సంతోష్ లతో నూతన కార్యవర్గాన్ని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ... కాలనీ సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే తీర్చడానికి ఎంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వసులతోపాటు కార్యవర్గ సభ్యులు అందరు సహకరించాలని అధ్యక్షులు కోరారు.

## ఎల్ ఆర్ ఎస్ సమయం ముగిస్తున్నందున ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలి

## బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 19): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎల్ ఆర్ ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కింద 2020 సంవత్సరంలో వెయ్యి రూపాయల ఫీజు చెల్లించిన వారి యొక్క రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్లు లింకు డాక్యుమెంట్లు సమర్పించాలని బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి కోరారు. ఈ నేపథ్యంలో గతంలో 1000 రూపాయలు ఫీజు చెల్లించిన వారు మిగతా ఫీజు చెల్లించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలని ఇట్టి స్కీం ముగుస్తున్నందున నగరపాలక సంస్థ ప్రజలకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# అభివృద్ధిపై తలసాని తప్పుడు ప్రచారం

:శిలాఫలకం సైతం ఆర్భాటంగా ఏర్పాటుచేసుకున్నారుగానీ పనులనుమాత్రం గాలికొదిలేసారని రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంతకుముందే రోడ్ల మరియు డ్రైనేజ్ వ్యవస్థ కోసం నిధులు ఆమోదించబడినపుడు ఎందుకు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే మరియు కాంట్రాక్టర్ పనులను ఇప్పటివరకు ప్రారంభించలేదు అని ప్రశ్నించారు. ఇది ప్రజల పట్ల ఎం.ఎల్.ఏ.కి ఉన్న అశ్రద్ధ మరియు నియోజకవర్గం మీద నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది అని రమేష్ అన్నారు.మరొక నాయకుడు డా.శివకుమార్ లాల్ మాట్లాడుతూ పనులేవో మొదలుపెట్టినట్లు డ్రైనేజీ పైపులవీ వేయకుండా అస్తవ్యస్తంగా తవ్విప దేసి మరింత అధ్వాన్నస్థితికి చేర్చి డివిజన్ ప్రజలకు మరింత అసౌకర్యాన్ని కలు గజేసారని అన్నారు. బీఅరెస్ నాయకులు బడ్జెట్ పై మాత్రమే ఆసక్తి చూపి స్తారు కానీ ప్రజల సమస్యల పరిష్కారం మీద కాదు అని తెలిపారు.ఈ ప్రెస్ మీట్ లో పి. చంద్రశేఖర్, పండు గౌడ్, కృష్ణ ముదిరాజ్, అబ్దుల్ కలీమ్, కె.ఎల్.శ్రవణ్, శ్రీ హరి, కృష్ణాప్రసాద్, హరి, సునీల్, మహేశ్, విశాల్ వంటి ప్రముఖ నాయకులు పాల్గొని ఈ సమస్యలపై తమ ఆందోళన వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ రంగంలో మై గ్రేడ్ కార్మికులను నిలువునా మోసం చేస్తున్న బడా కార్పొరేట్

గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 19):బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న బడ కన్స్ట్రక్షన్ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పని చేస్తున్న మై గ్రేడ్ కార్మికులను కంపెనీలు నిలువునా మోసం చేస్తున్నాయని ఆ కంపెనీ యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశాడుఆదివారం నాడు జరిగిన గండిపేట భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం వేతనాలు చెల్లించకుండా మైగ్రేడ్ లేబరును అతి తక్కువ వేతనాలు ఇచ్చి పని చేయించుకుంటూ వారిని ఆర్థికంగా దోపిడీకి గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారులేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు మంచినీళ్లు టాయిలెట్స్ లేక అడ్డాల దగ్గర కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని లేబర్ అధికారులు తక్షణమే అన్ని లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశాడుఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్ జిల్లా కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి మహాసభలో పాల్గొని మాట్లాడారుభవిష్యత్తులో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేయాల్సిన కర్తవ్యాలను తీర్మానాలను మహాసభ ఆమోదించినట్లు పర్వతాలు తెలిపారుఈ మహాసభలో మండల నాయకులు స్వామి బాబురావు మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా... 'రన్ ఫర్ భారత్ మాత'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: యువకులలో భారతమాత పట్ల మరింత భక్తి భావం నింపే కార్యక్రమంలో భాగంగా ఆదివారం మల్కాజి గిరిలో నిర్వహించిన "రన్ ఫర్ భారత్ మాత" కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్ నుండి ఈస్ట్ ఆనంద్ బాగ్ చౌరస్తా, అక్కడ నుంచి సుమా రు 5 కిలో మీటర్ల వరకూ రన్ ఫర్ భారత్ మాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో యువత, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా సాయిధామం పీఠాధి పతి శ్రీశ్రీ రామానంద ప్రభూజి, ముఖ్య వక్తగా ఏబీవీపీ మాజీ జాతీయ అధ్య క్షుడు మురళీ మనోహర్ లు హాజరైనారు. ఈ సందర్భంగా మురళీ మనోహర్ మాట్లాడుతూ.. భారతీ యులందరూ తమ మాతృభాషలో రాణించే విధంగా ముందుకు వెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. కుల ప్రస్తావన లేకుండా శాంతి, సామరస్యత భావంతో సమైక్యంగా ఉండాలని సూచించారు. ఇదే సనాతన ధర్మం చెబుతుందని, దీనికి చక్కటి ఉదాహ రణ ఇటీవల నిర్వహించిన కుంభమేళ అన్నారు. ఈ 5 కిలోమీటర్ల రన్ కార్యక్రమం మనలో ఉన్న సమైక్యతను చాటుతుందన్నారు. మన లో ఎందరో మన దేశ చరిత్ర వైభవం తెలియ క భారతదేశం గురించి తక్కువ చేసి మాట్లా డుతుంటారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. అలా మాట్లాడకుండా మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఔన్నత్యాన్ని చాటి చెప్పాల ని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ...ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. భారతీయ సనాతన ధర్మాన్ని,




మన సంస్కృతీ సంప్రదాయాలను, భావి తరాల వారికి తెలియజేయాల్సిన అవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భాను ప్రకాశ్, బీజేపీ జిల్లా కో-కోశాధికారి జీడి. బాల చందర్ గౌడ్, మౌలాలి డివిజన్ మాజీ అధ్య క్షుడు అనిపెద్ది సాయిబాబు, రాములు, నందు యాదవ్, వెంకట్ యాదవ్, నవీన్, సుకేష్ లతో పాటు స్థానిక యువతి, యువకులు, బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## 'రాజగోపాల్‌నగర్ లేఅవుట్ లబ్దిదారులకు న్యాయం జరగాలి'

### రాజగోపాల్‌నగర్ అసోసియేషన్ ప్రతినిధులు



ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ పరిధిలోని రాజగోపాల్‌నగర్ లేఅవుట్ లోని సర్వేనెం 119 నుంచి 220 వరకు మొత్తం 408 ఎకరాలకు పైగా కోర్టు కేసు పరిధిలో ఉన్న స్థలం కు సంబంధించిన సుమారు 3వేల వరకు ఉన్న లబ్దిదారులు 'రాజగోపాల్ నగ ర్ అసోసియేషన్' సభ్యులు తమకు న్యాయం జరగాలని కోరుతూ ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్‌లో దీక్ష నిర్వహించారు. ఏ.ల క్ష్మీనారాయణ (అధ్యక్షులు), డి.శ్రీనివాస్‌రావు(ఉపాధ్యక్షులు), సందీప్(ప్రధానకార్యదర్శి) ,ఉషారాణి, మాధవి తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. 40యేళ్ళకు పైగా అపరిష్కృతంగా ఉన్న ఈసమస్య పరిష్కారం కావాలని, ప్రభుత్వం చొరవతీసుకుని తమకు న్యాయం చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు డిమాండ్ చేసారు. న్యాయస్థానంలో ఉన్న ఈ స్థల వివాదానికి సంబంధించి తీర్పు కూడా వెలువడబోతుందన్నారు. ఈ లేఅవుట్‌లో అక్రమ నిర్మాణాలపై గతంలో అసోసియేషన్ ఫిర్యాదు మేరకు అధికారులు కూల్చివేసారని తెలిపారు. రాజగోపాల్‌నగర్ లేఅవుట్‌లో ఎలాంటి కట్టడాలు చేపట్టరాదని, ఇండ్లను కొనుగోలు చేయరాదని అసోసేయేషన్‌సభ్యులు తెలిపారు. కబ్జాదారుల బారినపడకుండా ఈ లేఅవుట్‌ను రక్షించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్‌చేసారు.

## గోవులు ,పశువుల గురించి మాట్లాడే బీజేపీ. అల్ కబీర్‌ను మూసివేయాలి, వేలల్లో పశువులవధ : లోక్ దల్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : దేశ వ్యాప్తంగా పశువుల కొనుగోలు, వాటి మంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్న ఆల్ కబీర్ సంస్థ దేశ వ్యవసాయానికి పెనుముప్పు అని, భారత జాతీయ లోక్ దళ్ ఆందోళన వ్యక్తం చేసింది. దేశం నుండి ప్రతి రోజు వేలల్లో పశువులను చంపుతూ, వాటి మాంసం విదేశాలకు తరలిస్తున్న నాటి, నేటి బీజేపీ కేంద్ర ప్రభుత్వం చీకటి ఒప్పందాల్లో మునిగాయని, భారత జాతీయ లోక్ దళ్. జాతీయ కార్యదర్శి, తెలంంగాణా, అధ్యక్షులు, పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆదివారం పార్టీ కార్యయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పుల్లూరు తోపాటు సెంట్రల్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ భారత దేశం నుండి ప్రతి రోజూ వేలల్లో బర్రెలు, గోవులు, ఎద్దులు, ఇతర పశువులు విదేశాలకు అక్రమ, అధికారిక పద్దతిలో దేశం లోని పశువుల ఎగుమతి, కేంద్ర సర్కార్ కనుసన్నలోనే జరుగుతోందని పుల్లూరు ఆరోపించారు. ఓ పక్క గోవులను కాపాడాలని బొంకుతున్న కాషాయపు శ్రేణులు గో శాలల నుండి కాభేలాలకు తరలిస్తున్నారని తెలిసిన దేశ వ్యాప్తంగా ఒక్క పోలీసు కేసు నమోదు కాలేదంటే ఉత్తర భారత వ్యాపారులకు రెండు తెలుగు రాష్టాల్లో గో సం రక్ష పేరు తో దోసుకొమ్మని, అధికారికంగా పశువులను అమ్ముకొమ్మని నాటి, నేటి కేంద్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. దేశంలో అత్యధికంగా, పశువుల ఎగుమతి లో మొదటి స్థానం లో ఉన్న ఆల్ కబీర్ సంస్థ, మార్వడీ.. బ్రాహ్మణ సంస్థ అని దేశ ప్రజలకు తెలియదుసని పుల్లూరు విచారం వ్యక్తం చేసారు. దేశ వ్యాప్తంగా ఆవులు, పెద్ద గోవులను, దూడలు, బర్రెలు ట్రాక్కుల్లో వెళుతుంటే, ఒక్కటీ నేటికీ పోలీసులకు, బీజేపీ నాయకులకు దొరకకుండా, కేవలం హైదరాబాద్ లో కి ప్రైవేట్ వ్యక్తులు తరలిస్తున్న పశువుల వశనలే ఎలా దొరుకుతున్నాయో పశువ సంవర్ధక శాఖ కే తెలియాలని, అధికారులు, పోలిసులకు తెలియకుండా పశు వుల రవాణా జరిగే అవకాశం లేదన్నారు. వారికి తెలిసి మూగ జీవాల తరలించడం ప్రజలకు తెలిసిందేనని. గో శాలల పేరుతో ఉత్తర రాష్ట్రాల సంపన్నులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో వ్యాపారం చేస్తున్నారని, ఇది నిజమని పుల్లూరు స్పష్టం చేశారు. %ణవంష్ట% తించారుదేశం లో పశువుల, గోవులను చంపి, వాటి మాంసన్ని విదేలోని పశువుల సంఖ్య రాబోవు 20 సంవత్సరాలలో పుస్తకాల్లో చూసుకోవలిసిన పరిస్థితి దేశ ప్రభుత్వం చేస్తోందాన్నారు. వధ శాలకు ఎగుమతి చేస్తున్న ఆల్ కబీర్ సంస్థ భారత్ లో ఏకైక పెద్ద గోవులు, బర్రెలు, ఎద్దులు, పసి గోవులను విదేశాలకు ఎగుమతి చేసే సంస్థ అధిపతి, హిందువు. బీజేపీ సభ్యుడు. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వ దంద్వ నీతులు అని పుల్లూరు ఈసదించారు. దేశం లోంచి ఒక్క పశువుకూడా వదకు గురి కావొద్దని. ఇక జరిగితే చట్టాలప్రకారం, సుప్రీం కోర్ట్ ను ఆశ్రయిస్తామని పుల్లూరు కేంద్రం ప్రభుత్వాన్ని హెచ్చ సారించారు.

# సమగ్ర సర్వేను బహిర్గత పరచాలి

▸▸ సమగ్ర సర్వే ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

▸▸ బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. సమగ్ర సర్వే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులలోపు సర్వే వివరాలను ప్రకటిస్తామని చెప్పి రెండు నెలలు గడుస్తున్నా కూడా సర్వే వివరాలను ప్రకటించకుండా జాప్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ హామీని అమలు పరచాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంబేద్కర్, బాబుజగ్జీవన్ రాం విగ్రహాలకు పూలమాల సమర్పణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో భాగం గా (రెండవ వారం) మల్కాజిగిరి చింతల్ బస్తీలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, గఫూర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలపై దృష్టి పెట్టండి.

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సనత్ నగర్ నియోజకవర్గంలో భాగమైన బన్సీలాల్ పేట్ డివిజన్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్త అధ్వాన్నంగా, దయనీయస్థితిలో ఉన్నాయనీ, ఈ సమస్యలు చాలా సంవత్సరాలుగా యధాతథంగా కొనసాగుతున్నాయనీ డివిజన్ ఎస్.సి.సెల్ చైర్మెన్ జి.ఎల్.రమేష్ మీడియా సమావేశంలో వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 2021, 2023లో అప్పటి బీఅరెస్ ప్రభుత్వ అధ్వర్యంలో రెండు సార్లు నిధులు కేటాయించుకుని రోడ్లు, డ్రైనేజీల మరమ్మత్తులకై బోయిగూడలో శిలాఫలకం సైతం ఆర్భాటంగా వేయించారు. కానీ పనులను మాత్రం గాలికొదిలేసారని జి ఎల్ రమేష్ పేర్కొన్నారు. ఇంతకుముందే రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థ కోసం నిధులు ఆమోదించబడినవుడు ఎందుకు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే, కాంట్రాక్టర్ పనులు ఇప్పటివరకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఇది ప్రజల పట్ల ఎం.ఎల్.ఏ.కి ఉన్న నిర్లక్ష్యం చిన్నచూపని పేర్కొన్నారు. ఇది నియోజకవర్గం పై ఆయన నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని రమేష్ ఆరోపించారు. మరొక నాయకుడు డా. శివకుమార్ లాల్ మాట్లాడుతూ పనులేవో మొదలుపెట్టినట్లు డ్రైనేజీ పైవులవీ వేయకుండా అస్తవ్యస్తంగా తవ్విపడేసి మరింత అధ్వాన్నస్థితికి చేర్చి డివిజన్ ప్రజలకు మరింత అసౌకర్యాన్ని కలుగజేసారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఅరెస్ నాయకులు బడ్జెట్ పై మాత్రమే ఆసక్తి చూపిస్తారు కానీ ప్రజల సమస్యల పరిష్కారం మీద కాదని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో పి. చంద్రశేఖర్, పందు గౌడ్, కృ౦ఎష్ణ ముదిరాజ్, అబ్దుల్ కలీమ్, కె.ఎల్.శ్రవణ్, శ్రీ హరి, కృ౦ఎపాప్రసాద్, హరి, సునీల్, మహేశ్, విశాల్ వంటి ప్రముఖ నాయకులు పాల్గొని ఈ సమస్యలపై తమ ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆత్మీయనేస్తం.. ఓ బంధం!



ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : 'ఆత్మీయనేస్తం' వివాహ పరిచయవేదిక త్యాగరాయగానసభలో విజయవంతంగా జరిగింది. ఒంటరి మహిళలు, పురుషులు 'ఆత్మీయనేస్తం' సంస్థ ద్వారా కలిసి ఓ శాశ్విత వివాహ బంధంగా మారేందుకు వివాహపరిచయ వేదికలో సమావేశమయ్యారు. ఆత్మీయనేస్తం నిర్వాహకులు-దుర్గాభవాని, సిద్దం మాధవరావుతో పాటు ఆర్గనైజర్లు- దుర్గారావు, ప్రభాకర్, ఉమాశంకర్, చంద్రమౌళి, పద్మ, విశ్వనాథ్, జయమహాలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 4నెలల క్రితం ప్రారంభమైన సంస్థలో సుమారు 150మందికి పైగా ఉన్న సభ్యులు ఉన్నారు. ఆత్మీయనేస్తంలో సుమారు 80మంది ప్రథమ వివాహపరిచయవేదికకు హాజరయ్యారు. తొలి వివాహవేదికపై మూడుజంటలు ఒకటయ్యాయని నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేసారు. 7989635080/8906161821నెంబర్‌కు మరిన్ని వివరాలకోసం సంప్రదించాలని నిర్వాంహకులు తెలిపారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
20 జనవరి 2025

# హుస్నాబాద్, అక్కన్నపేట్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

✦ కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవ సభ ✦ పర్యాటక కేంద్రంగా మహాసముద్రం గండి
✦ 10 కోట్లతో అభివృద్ధి ప్రతిపాదనలు : రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



మేజర్ న్యూస్, హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలలోని పలు గ్రామాలలో ఆదివారం రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీ రాజ్ రోడ్లు, బీటీ రోడ్లు, మరియు భవనాలకు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం హుస్నాబాద్ మహా సముద్రం గండిలో కరీంనగర్ కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు స్వాగతం ఫలితారు. వాకర్స్ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మహాసముద్రం గండి వద్దకు మీ కుటుంబాలను తీసుకొని వచ్చి సందర్శించండన్నారు. సర్వాయి పాపన్న వారసత్వం , గుట్టలు, కోటలు స్వాగత తోరణాలు,ఆంజనేయ స్వామి గుడి భైరవ స్వామి గుడి అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయనీ, ఇది చారిత్రాత్మక ప్రదేశం గతంలోనే అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు జరిగాయన్నారు. సైదాపూర్ మండలం సర్వాయి పేటలో సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర తెలిసేలా అభివృద్ధి చేయడానికి టూరిజం నుండి మంజూరు అయిందనీ,10 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు పంపారన్నారు. పక్కనే ఎల్లమ్మ చెరువు , గౌరవెల్లి ప్రాజెక్టు ఉందనీ, గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టులు అన్నదమ్ములనీ త్వరలో పూర్తి చేస్తామని సాగునీరు అందిస్తామని అన్నారు. ప్రకృతి వాతావరణం గుట్టలు , వ్యవసాయ నేపథ్యం ఉన్న గ్రామాలు ఉంటాయన్నారు. హుస్నాబాద్ లో పాలు ఉత్పత్తి చేసే వారు ఎలాంటి ప్రాసెసింగ్ లేకుండానే పాలు అమ్ముతారన్నారు.మంచి నాణ్యమైన పెరుగు లభిస్తుందనీ, కరీంనగర్ దగ్గర ఉన్న కొత్తపల్లి రాజీవ్ రహదారి నుండి హుస్నాబాద్ వరకు 87 కోట్లతో నాలుగు లైన్ ల రోడ్డు త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు.



ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు జాతీయ రహదారి ఉందనీ, కాశ్మీర్ గడ్డ 24 వ వార్షికోత్సవంకు రావాలని నన్ను కరీంనగర్ లో ఆహ్వానించారు. మహా సముద్రం గండి వద్ద ఈ కార్యక్రమం చేసుకోవాలని చెప్పానని, ఇక్కడే ఏర్పాటు చేశారన్నారు.ఇక్కడ గుట్టలు ,చెట్లు ,నీళ్లు గ్రీనరీ ఉందనీ,కరీంనగర్ ,హనుమకొండ ,సిద్దిపేట వారిని ఇక్కడికి ఆహ్వానించి ఇక్కడికి పర్యాటకులు వచ్చే విధంగా చేస్తున్నామన్నారు. ఈ ప్రాంత గుట్టలకు ట్రెక్కింగ్ చేయడానికి ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేస్తున్నామని, 25 వ వార్షికోత్సవం ఇక్కడే చేస్తామనే విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.కరీంనగర్ లో ఉన్నప్పుడు కాశ్మీర్ గడ్డ వాకింగ్ తీసుకుపోయే బాధ్యత మీది వాకింగ్ ప్రజలను కలవడానికి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. గతంలో 84 మంది వాకర్స్ ని ఢిల్లి తీసుకుపోయామని, వాకర్స్ ప్రత్యేక సమావేశాలు ఇక్కడే పెట్టుకోవాలని భోజనాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇది పర్యాటక ప్రాంతమని పబ్లిక్ పెరుగుతుంటే అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ రావు, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు కంది తిరుపతిరెడ్డి, దొంత.సుధాకర్, వైస్ చైర్మన్ బంక చందు, కాంగ్రెస్ నాయకులు అక్కు శ్రీనివాస్, జంగపల్లి ఐలయ్య, వాకర్స్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్స్ ఇవ్వడం జరుగుతుంది: కలెక్టర్

● రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ ● ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారు గ్రామ సభలలో అర్జీలు సమర్పించవచ్చని స్పష్టీకరణ ● 21 నుంచి గ్రామసభలు ప్రారంభం గ్రామ సభకు విస్తృత ఏర్పాటు చేయాలి ● నిరంతర ప్రక్రియగా సంక్షేమ పథకాల అమలు ● మెదక్ మండలం పాతూర్ గ్రామంలో న్యూ రేషన్ కార్డ్ వెరిఫికేషన్ క్షేత్రస్థాయిలో పరిశీలన జిల్లా : కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....మెదక్ మండలం పాతూర్ గ్రామంలో న్యూ రేషన్ కార్డ్ వెరిఫికేషన్ క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. ఇంతకుముందు జరిగిన సర్వేలలో ఎప్పుడు దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభలో వాళ్ళ చేత కొత్త దరఖాస్తులు తీసుకోబడుతాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు.ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబితా సామిజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 26 ప్రారంభించనున్న నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు, ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డులు జారీకి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని అన్నారు.వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందని చెప్పారు. ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 - 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంది. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, తదితర వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ టీములు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసాకు అర్హులైన లబ్దిదారులను గుర్తించాలన్నారు.ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.

# కామవ్వ మాత విగ్రహ ప్రతిష్టాపనలో

పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టీ మండల్ మూర్కుంజల్ గ్రామంలో ఆదివారం కురుమ కులస్తుల ఇష్ట దైవం అయిన కామవ్వ మాత విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గోని విగ్రహ ప్రతిష్టాపన చేసి మాత ఆశీస్సులు తీసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా వారికి గ్రామస్థులు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి శ్రీకాంత్ వైద్యనాథ్ ఉత్తమ్ రావ్ మల్గొండ సాయి గొండ పుడ్లిక్ గొండ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై ప్రతి ఒకరికి అవగాహన అవసరం

- రాజ్ పుష్ప క్లబ్ హౌస్ లో సైబర్ నేరాల పై అవగాహన
- ప్రజలకు అవగాహన కల్పించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు - తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజిపి శిఖా గోయెల్ ఆదేశాల మేరకు కార్యక్రమం



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : సైబర్ నేరాలపై ప్రతి ఒకరికి అవగాహన అవసరమని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు సూచించారు. ఆదివారం తెల్లాపూర్ పరిధిలోని రాజ్ పుష్ప క్లబ్ హౌస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీలో డిజిటల్ అరెస్టుపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజిపి శిఖా గోయెల్ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు హరికృష్ణ, కె.వి.ఎం ప్రసాద్, సూర్య ప్రకాష్, సంగారెడ్డి జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు డిజిటల్ అరెస్టులపై అవగాహన కలిగి ఉండాలని, పోలీసులు ఎవరు డిజిటల్ రూపంలో అరెస్టులు చేయరని, డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ కాల్ వస్తే సైబర్ నేరగాళ్ల నుండి వచ్చిందని గుర్తుంచుకోవాలన్నారు. సోషల్ మీడియాను అదునుగా చేసుకుని సైబర్ నేరగాళ్లు యువత, సీనియర్ సిటిజన్, విద్యార్థులు అన్ని వర్గాల వారిని టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టకూడదని, గుడ్డిగా అపరిచిత వ్యక్తులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను నమ్మకూడదని తెలిపారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరుగుతే వెంటనే 1930 కు ఫోన్ కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన గంట వ్యవధిలో (గోల్డెన్ అవర్) లో ఫిర్యాదు చేసినట్లయితే నగదు సీజ్ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ సైబర్ హుడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ, సభ్యులు మదన్మోహన్, వేణుగోపాల్ రెడ్డి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జార్కండ్ రాంచీలో పార్లమెంటరీ కమిటీ సమావేశానికి హాజరైన ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేందర్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : ఝార్కండ్ రాంచీలో జరిగిన పార్లమెంటరీ కమిటీ ఎస్సీ ఎస్టీ సంక్షేమసమావేశానికి హైదరాబాద్ బీహెచ్ఈఎల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ హాజరయ్యారు. పార్లమెంటరీ కమిటీ ఎస్సీ ఎస్టీ చైర్మన్ డాక్టర్ ఫాగాన్ సింగ్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల పార్లమెంటరీ కమిటీ సభ్యులతో 17 న జరిగిన సమావేశానికి సురేందర్ రవీందర్ హైదరాబాద్ బీహెచ్ఈఎల్ నుండి హాజరయ్యారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలను,వసతులను వివరించారు. అదేవిధంగా భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ బలహీన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు పొందుపరచారని, కాగ పల్లెల్లో నివసిస్తున్న అర్హులైన చదువుకున్న పేద వారు రిజర్వేషన్ తో ఉద్యోగం పొంది కుటుంబం



అభివృద్ధి చెందుతున్న సమయంలో, అకస్మాత్తుగా కుటుంబ పెద్దదిక్కైన ఉద్యోగి మరణిస్తే తక్షణమే ఆ కుటుంబాల్లో ఉన్న అర్హులైన వారికి అర్హతను బట్టి పర్మనెంట్ ఉద్యోగాన్ని ప్రకటించాలని కోరారు. చనిపోయిన కుటుంబానికి ఇచ్చిన ఆ రిజర్వేషన్ ఫలాలు ఆ కుటుంబం జీవితాంతం బాగుపడాలంటే అదే కుటుంబ సభ్యులకు ఒకరికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వాల్సిన బాధ్యత వుదన్నారు. ఎన్నో కుటుంబాలు రిజర్వేషన్ వల్ల ఉద్యోగం పొంది మరణించిన వారికి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో తిరిగి వారు పల్లెల్లోకి వెళ్లి నిరుపేదంతో జీవనం సాగిస్తున్నారని , వారి పిల్లలకు సరైన చదువులు చదివించలేక, పెళ్లిళ్లు చేయలేక నరకయాతన పడుతున్నారని సురేందర్ , రవీందర్ కమిషన్ కు వివరించి మెమోరాండం అందజేశారు.

# పుల్కల్ మండలంలో పాఠశాలల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ

## : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



పుల్కల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని పుల్కల్ కస్తూర్బా పాఠశాల, మోడల్ స్కూల్ మరియు హాస్టల్, రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా తీర్చిదిద్దేందుకు ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకున్నారు పుల్కల్ లోని %ఖ+దీఎ%, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రత్యేక బడ్జెట్ వెచ్చించి పనులను ప్రారంభించడం జరిగింది వాటిని అకస్మికంగా ఆదివారం తనిఖీ చేశారు కస్తూర్బా లో వంటగది, డిజిటల్ క్లాస్ రూమ్స్, భోజన శాల, ప్రహరీ గోడ, పేరెంట్స్ వెటింగ్ హాల్, మూత్రశాల, సెక్యూరిటీ రూమ్ నిర్మాణాలను స్వయంగా వెళ్లి పరిశీలించి త్వరలోనే అన్నీ పనులను పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించినారు . మోడల్ హాస్టల్ యందు పనులను పరిశీలించి డైనింగ్ హాల్ వంటగదిలను నిర్మించాలని కాంట్రాక్టర్కు చెప్పారు రెసిడెన్షియల్ స్కూల్లో ప్రార్థన స్టేజిలను విద్యార్థులకు ఉపయోగపడే అన్ని సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు 100 కోట్లతో సింగూర్ టూరిజం ఏర్పాటు చేస్తానని తెలిపారు త్వరలో కెనాల్ సీసీ పనులు ప్రారంభిస్తానని ప్రారంభంలోగా మండలంలో అన్ని పనులు పూర్తి కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు మండల కేంద్రంలో భూలక్ష్మి దేవి మరియు సరస్వతీ దేవి ఆలయాన్ని సందర్శించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు ఆలయానికి సంబంధించిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పాండు, డిప్యూటీ ఎమ్మార్వో కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, మాజీడిసిసి డైరెక్టర్ రామచంద్ర



రెడ్డి, లక్ష్మారెడ్డి,గోవర్ధన్ అంజయ్య, బోయిని శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఉదయ్, మాజీ ఉప సర్పంచ్ మన్నె విట్టల్, యువజన సంఘాల అధ్యక్షుడు బోయిని దామోదర్, ఫక్రుద్దీన్, కరుణాకర్, ప్రశాంత్, కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వీరశైవ సమాజం చౌకి మఠం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో గల చౌకీమట్టం నందు వీరశైవ సమాజం చౌకి మఠం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి వారి ఆశీస్సులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సమాజం అధ్యక్షులుగా చీల మల్లన్న ప్రధాన కార్యదర్శిగా పిల్లోడి విశ్వనాథం కోశాధికారిగా పులుమామిడి వీరేశం,గౌరవ అధ్యక్షులుగా బోడగామ శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా కొవ్వూరి విజయ్ కుమార్, గంటల బసవరాజ్, గౌరవ కార్యవర్గ సభ్యుల చే పూజ గురువర్యులు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. తదుపరి శతస్థల బ్రహ్మ 108 శ్రీ శివయోగి శివచార్య స్వామి వారు మాట్లాడుతూ వీరశైవ ధర్మం చాలా ప్రాచీనమైనటువంటిది అత్యంత పవిత్రమైనటువంటిది గురుపరంపరలో వీరశైవ ధర్మాన్ని మనందరం ఆచరిస్తూ ముందు తరాలకు ఈ ధర్మాన్ని ఆపాదించే బాధ్యత మనందరిపై ఉంది అని ఉపదేశం అందజేశారు. సమాజం సభ్యులందరికీ పూజ గురువర్యులు మంగళ ఆశీస్సులు తెలియజేశారు. సమాజం అధ్యక్షులు చిల మల్లన్న ప్రధాన కార్యదర్శి పిల్లోడే విశ్వనాథం మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల కాలం పరిధిలో భాగంగా మాకు అందజేసినటువంటి బాధ్యతలను మేము విస్మరించకుండా సమాజ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద మఠం లింగానంద్ స్వామి, జంగమ మహేశ్వరులు,జిల్లా వీర శైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ఎడ్ల బజార్ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాష్ మరియు రాచన్న చౌకీ మఠం కార్యవర్గ సభ్యులు, సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# కెసిఆర్ కృషి తోనే కాళేశ్వరం జలాలు

## - మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





సిద్ధిపేటరూరల్,మేజర్ న్యూస్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి తోనే కాలేశ్వరం జలాలు సాధ్యమైనయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు .ఆదివారం మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామం లో జరుగుతున్న మల్లన్న ఉత్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇర్కోడ్ మల్లన్న, కొమరవెల్లి మల్లన్న ఉత్సవాలు ఒకేరోజు జరగడం సంతోషం గా ఉందన్నారు. ఇర్కోడ్ మల్లన్న ను చుస్తే కొముురవెల్లి మల్లన్న ను చుసినంత ఆనందం ఉందన్నారు.అంతే పుణ్యం దక్కాలని ప్రజలందరూ సంతోషం గా వర్ధిల్లాలని అన్నారు. సీఎం కెసిఆర్ కృషి తో ఈ ప్రాంతం కాళేశ్వరం జలాలతో రంగనాయక సాగర్ విరాజిల్లుతుందని చెప్పారు. అనంతరం అన్నదాన వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సూడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, సత్యనారాయణ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ రడ్డి, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాయికోడ్ కు మంత్రి దామోదర్ రాక

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవాలయం పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం సొమవారం నాడు జరుగనున్నట్లు సంగాఊ జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్మన్ జి అంజయ్య, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు, రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ లు తెలిపారు. ఉదయం 11:30 గంటలకు వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్ లో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో పాటు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి లు హాజరవుతున్నట్లు తెలిపారు. చైర్మన్ గా సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్గా గువ్వ భీమన్న, పలువురు డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు చెప్పారు. వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు

# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: సంక్రాంతి పర్వదినం సందర్భంగా గజ్వేల్ ఏబిసి చిల్డ్రన్ హాస్పిటల్ మరియు అహ్మదిపూర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ వారం రోజులపాటు అహ్మదిపూర్ గ్రామంలో నిర్వహించారు.మొదటి బహుమతి వెంట్రావుపేట్,రెండవ బహుమతి కుకునూరుపల్లి విజయాన్ని సాధించారు. కుకునూరుపల్లి గ్రామానికి చెందిన అఖిల్ కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీ గెలుపొందారు.

# ప్రోటోకాల్ పేరుతో అభివృద్ధిని అడ్డుకోవడం బిఆర్ఎస్ పార్టీకి తగదు

**- గత 10 సంవత్సరాలు దుబ్బాకను అభివృద్ధిలో వెనుకకు నెట్టిన నాయకుడు హరీష్ రావు - హరీష్ రావు మాయ నుండి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక బిఆర్ఎస్ నాయకులు బయటకు రావాలి - బిఆర్ఎస్ పార్టీ చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు -దుబ్బాకను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి , దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్...**



దుబ్బాకఆర్సీ / అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ శనివారం రోజున దుబ్బాక నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ చేస్తున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు ప్రోటోకాల్ పేరుతో చిల్లర రాజకీయాలు చేయడం దుబ్బాక అభివృద్ధిని అడ్డుకోవడం వారి అవివేకానికి నిదర్శనమని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో పార్టీకి సంబంధించిన వ్యక్తులను వేదిక పైన కూర్చోబెట్టి కొబ్బరికాయలు కొట్టిచ్చిన చరిత్ర ఇక్కడి ప్రజలు మర్చిపోలేదని తెలిపారు. ఈ రోజు ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు తీరు దయ్యాలే వేదాలు వల్లించినట్లు ఉన్నదని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండగా దుబ్బాక నియోజకవర్గంను అన్ని రకాల అభివృద్ధి చేస్తాను అని చెప్పిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు తన నియోజకవర్గం సిద్దిపేటను అభివృద్ధి చేసుకున్నారని తెలియజేశారు. ఒక దశలో సిద్దిపేట దుబ్బాక నియోజకవర్గలు నాకు రెండు కళ్ళు అని చెప్పిన హరీష్ రావు దుబ్బాక నియోజకవర్గం కన్నును పొడిచి సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధి చేసుకున్నది నిజం కాదా? ఈ విషయాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుబ్బాక ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ఈ రోజు సజావుగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు మాయ నుండి బయటకు రావాలని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి సహకరించాలని తెలిపారు. మీరు ఇదే విధంగా అభివృద్ధిని అడ్డుకుంటే దుబ్బాక మరింత వెనుక పడుతుందని ఇక్కడి ప్రజలు మిమ్మల్ని క్షమించారని మీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయలేరు. అభివృద్ధి చేస్తానని ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీని చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని అడ్డుకోవడం ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు. రాబోయే రోజుల్లో మీ వ్యవహార శైలి ఇలాగే ఉంటే ప్రజలు తిరగబడి తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి ఉత్తం నరేష్, షేర్ పల్లి స్వామి కూతురి చందు వెలుపుల యాదగిరి ముదిరాజ్ దేవర మైపాల్ యాదవ్ జీడిపల్లి రమేష్, బోరేడి హనుమంత రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు:?

## గ్రామపంచాయతీ ఎన్నికలు.. పాత రిజర్వేషన్లు కొనసాగేనా..?




కొల్చారం మేజర్ న్యూస్: తెలంగాణలో తర్వలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకు సంబంధించిన కసరత్తు జరగుతోంది. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాత రిజర్వేషన్లు కొనసాగుతాయా? లేక కొత్తగా రిజర్వేషన్లు అమలు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. 2018లో పాలకవర్గం రిజర్వేషన్ 5 సంవత్సరాలకు ఒక కాలపరిమితి, మరొక 5 సంవత్సరాలకు 2 పర్యాయములు సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికి ఒకే రిజర్వేషన్ కొనసాగుతుందని చట్టం చేయడం జరిగింది. ఈ విధానం రూపొందించిన బీఆర్ఎస్ ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల కాలపరిమితి, (రెండు పర్యాయాల రిజర్వేషన్) మారు-స్తుందా...? లేదా అనేది చర్చనీయాంశమైంది. గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న స్థానిక నేతలు రిజర్వేషన్ గురించి ఆలోచనలో పడ్డారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, జనరల్, మహిళా రిజర్వేషన్ ఆశావాహులు సర్పంచ్ అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసానిరుపేదలకు న్యాయం జరుగుతుందా...?

## - ఈ పథకానికి ఎవరు లబ్ధిదారులు...?



కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మేజర్ న్యూస్ తెలంగాణ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఇప్పటికే రైతు రుణమాఫీ రూ.2 లక్షలు అమలు చేయగా.. తాజాగా రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందించేందుకు రెడీ అయింది. ఇక ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు ఏటా రూ.12వేలు ఇవ్వాలని డిసైడ్ అయిన సంగతి తెలిసిందే. దాదాపు 12 లక్షల కుటుంబాలకు ఈ నగదు ఇచ్చే యోచనలో సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. తొలి విడత రూ.6వేల చొప్పున నేరుగా అకౌంట్లలోకి డబ్బులు జమ చేయనున్నారు. కాగా ఈ పథకానికి అర్హులుగా భూమి లేని నిరుపేదలై ఉండి కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులకు వెళ్లినవారిని పరిగణనలోకి తీసుకోనున్నారు. ఇక ఈ పథకానికి అర్హులను ఎంపిక చేసే ప్రక్రియలో రెవెన్యూ, వ్యవసాయ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు కీలకంగా వ్యవహరిస్తారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద జాబ్కార్డులు పొందిన కుటుంబాలను పరిగణనలోనికి తీసుకుంటారు. రైతుభరోసా కోసం నిర్వహించనున్న గ్రామ-సభల్లోనే ఈ పథకం లబ్ధిదారులను గుర్తించనున్నారు. ఆయా సభల్లో ము-సాయిదా జాబితాను బహిరంగంగా ప్రదర్శిస్తారు. వాటిని చదివి వినిపించిన తర్వాత చర్చించి గ్రామసభలోనే ఆమోదం తీసుకుంటారుగ్రామసభలో ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపీడీవో వాటిపై పది రోజుల్లో చర్యలు తీసుకుంటారు. గ్రామసభల్లో ప్రాథమికంగా ఎంపికైన వారికి... ఎక్కడైనా వ్యవసాయ భూములు ఉన్నాయా? అనే కోణంలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పరిశీలించనున్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలుగా అధికారులు నిర్ధారించిన తర్వాత వారి సమాచారాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు 25న రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నారు. దీని ఆధారంగా ప్రభుత్వం 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం విడుదల చేయనుంది. ఇక రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయం కింద రూ. 12 వేలు ఇచ్చేందుకు సిద్ధమైంది. అందుకోసం కసరత్తు మ్మొదలుపెట్టిందివ్యవసాయ యోగ్యంగాని భూముల గుర్తింపునకు ఈ నెల 16 నుంచి 20 వరకు రెవెన్యూ గ్రామాల వారీగా సర్వే నిర్వహించాలని రేవంత్ ప్రభుత్వం ఆదేశించింది. గుర్తించిన భూముల జాబితాలను ప్రదర్శించేందుకు గాను ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు జరపాలని ఇప్పటికే అధికారులను ఆదేశించింది. ఇక ఈ నెల 26 నుంచి రైతుభరోసాను అమలు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. వ్యవసాయ యోగ్యంగాని భూముల గుర్తింపునకు ఈ నెల 16 నుంచి 20 వరకు రెవెన్యూ గ్రామాల వారీగా సర్వే నిర్వహించాలని రేవంత్ ప్రభుత్వం ఆదేశించింది. గుర్తించిన భూముల జాబితాలను ప్రదర్శించేందుకు గాను ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు జరపాలని ఇప్పటికే అధికారులను ఆదేశించింది. ఇక ఈ నెల 26 నుంచి రైతుభరోసాను అమలు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఎవరి పథకానికి అర్హులో తెలియనుంది.

# పరామర్శ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ అంగిర్గా (%దీ%) గ్రామానికి చెందిన షేక్ రఫీక్ నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ నాయకులు శ్రీకాంత్ మాన్సింగ్ మహారాజ్ శివారెడ్డి బాబు మియా ప్రవీణ్ శంకర్ పరశురాం నాయక్ మన్సూర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం



కొండాపూర్ మేజర్ న్యూస్ : క్రీడలు శారీరకంగా మానసికంగా ఆనందాన్ని,ఆరోగ్యాన్నిస్తాయని తొగర్ పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన కళ్యాణ్ బ్రదర్స్ నందు ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్,రాజు,సందగళ్ళసునీల్,ప్రశాంత్ గౌడ్,జాంగిర్, ఎర్రోళ్ల రవి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ.. క్రీడలు శారీరకంగా మానసికంగా ఎన్నో ప్రయోజనాలను కల్గి స్తాయన్నారు. క్రీడలు ఆడటం వలన సమయస్ఫూర్తి, ఒకరితో ఒకరికి సమన్వయం, కలసికట్టుగా ఉండటం, ఆత్మవిశ్వాసం,పట్టుదల లాంటి అనేక మంచి అలవాట్లు వస్తాయన్నారు. శరీరపరంగా కండరాల దృఢత్వానికి వ్యాయామంతో పాటు క్రీడలు ముఖ్య మన్నారు. గెలుపు కన్నా స్పోర్ట్స్ పాల్గొనడం ముఖ్య మన్నారు. క్రీడలలో ప్రతి ఓటమి,ఒక పాఠాన్ని నేర్పుతుందని జీవితంలో ఏవిధంగా విజయం సాదించాలనేది ఓటమి నుండే తెలుస్తుందన్నారు. ఈ పోటీలలో ప్రథమ అవార్డు తొగర్ పల్లి గ్రామానికి, ద్వితీయ అవార్డు అనంతసాగర్ గ్రామానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ యువత ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ సంజీవనరావుపేట్ గ్రామ సమీపంలోని తుప్పల వాగు పైన వంతెనను గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు చేశానని దాని కాంట్రాక్టులు పొంగులేటి నరసింహారెడ్డి కి రావడంతో అతను పనిని ప్రారంభించక ఆలస్యం చేసి ఇప్పుడు ప్రారంభించారు దానికి ఇప్పుడు ఉన్నా ఈ ఎమ్మెల్యే సంజీవరెడ్డి నేను శాంక్షన్ చేయించానని చెప్తున్నారు మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అని ముద్దాడే ఈ కాంగ్రెస్ నాయకులు ఈ ఎమ్మెల్యే కి బాగా అలవాటయిపోయింది అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు. అలాగే గత 70 సంవత్సరాల నుండి ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నారాయణఖేడ్ లో గ్రంథాలయం ఒక కిరాయి భవనంలో చిన్న గదిలో ఉండేది అని నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రంథాలయ భవనాన్ని శాంక్షన్ చేయించి నిర్మింపజేసి ప్రారంభింప చేశానని ఇప్పుడు దానికి ఫోజులు కొడుతూ ఫోటోలు పెడుతూ నేను చేశాను అని చెప్పుకోవడం ఈ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి సిగ్గుచేటు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు సాయి రెడ్డి మాజీ ఎంపీటీసీ భూపాల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోచయ్య నాయకులు శ్రీనివాస్ శంకర్ రావు నాగారపు అంజయ్య బేగారీ యాదగిరి సుధాములు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ పర్యటనలో వారి కానువాయికి అడ్డు తగిలి దాడికి ప్రయత్నం

### పోలీసుల వీధులకు ఆటంకం కలిగించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్



దుబ్బాకఅర్సీ. సూర్య మేజర్ న్యూస్:శనివారం రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ దుబ్బాక నియోజకవర్గం పర్యటనలో ఎమ్మెల్యే అనుచరులు వారి కాన్వాయి కి అడ్డుగా వెహికల్ అడ్డుపెట్టి మంత్రి పర్యటనకు అడ్డు తగిలిన వ్యక్తిని అక్కడ విధులు నిర్వహిస్తున్న దుబ్బాక సీఐ పక్కకు తొలగించగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సిఐ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మా అనుచరులపై దాడి చేస్తున్నరాని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సిఐని బెదిరించడం చాలా బాధాకరమైన విషయమన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ గుండాలు వారిని ప్రోత్సహించిన శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు. దుబ్బాక పోలీస్ స్టేషన్ లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం కోసమే దుబ్బాక శాసనసభ సభ్యులు శనివారం రోజున అడుగడుగున మంత్రి ని అవమానపరిచే విధంగా గుండా రాజకీయాలు చేస్తూ విధుల్లో ఉన్న అధికారులను నోటిదురుసు మాటలతో సిఐ ని కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి చెందడం దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఇష్టం లేదని శనివారం రోజున కండ్లకు కట్టినట్టు తెలిసిందన్నారు. ఈ ప్రాంతానికి ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ వచ్చినప్పుడల్లా వారిని అడ్డుకుంటూ ఇక్కడి ప్రాంత అభివృద్ధి జరగకుండా మళ్లీ వలసలను ప్రోత్సహిస్తున్న దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక ప్రాంతంలో శాంతి భద్రతలను ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్నటువంటి దుబ్బాక సిఐ పైన ఇలాంటి అనుషిత వాక్యాలు చేయడం ఈ ప్రాంత ప్రజల తరఫున ఖండిస్తున్నమన్నారు. పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వారి పైన పీడీ యాక్ట్ రౌడీషీటు ఓపెన్ చేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు తునికి సురేష్ దుబ్బాక నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు బురని శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు కర్ణంపల్లి రమేష్ గౌడ్ అనంతుల స్వామి లోకాల్ ఎమ్మెల్యే మాడుగుల ఎల్లం సత్తు శ్రీనివాస్ రెడ్డి ఐరేని సాయి దేవుని రాజు మహమ్మద్ సలీముద్దీన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### - దుబ్బాక చేరుకున్న ప్రచార జాత - 25 ప్రజా ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయండి




దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని అదివారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రచార జీపుజాత ప్రారంభించి దుబ్బాక చేరుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా దుబ్బాక లొ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏం నరసింహులు మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారథి సిపిఎం పార్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడే సీపీఐ (ఎం) రాష్ట్ర 4వ మహాసభలు 2025 జనవరి 25-28 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా జనవరి 25న జరిగే భారీ ప్రదర్శన, బహిరంగసభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు కార్పొరేట్లు బడాబాబులకే ఉపయోగపడుతున్నాయి తప్ప సామాన్య, పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా లేవని నిరుద్యోగం నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని.కార్మికులకు కనీస వేతనాలు అందడంలేదని రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదని విమర్శించారు.విద్య, వైద్యం ప్రైవేటీకరణ మహిళలు దళితులు గిరిజనులు మైనారిటీలు బలహీన వర్గాలపై దాడులు కొనసాగుతున్నాయని మండిపడ్డారు.సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక పేదల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)ను బలపరచాలని అన్నారు.మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేవారికి వ్యతిరేకంగా పోరాడాలని ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలని అన్నారు.రాజ్యాంగ హక్కులను కాలరాచేందుకు రాష్ట్రాలను హక్కులను హరించేందుకు పూనుకుంటున్న బీజేపీ విధానాలను ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు.రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యం లౌకిక విలువల కోసం పోరాడేందుకు సీపీఎం వామపక్ష ఉద్యమం బలపడాలని అన్నారు. అనంతరం సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం పరిధిలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల మధ్యన అధికారం కోసం కొట్లాట తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నించడం లేదని విమర్శించారు.దుబ్బాక ప్రాంత అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిధుల కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.తమ పదవుల కోసం పోరాటం తప్ప ప్రజా అభివృద్ధికీ ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే పోరాడుతుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో దుబ్బాక ప్రాంత అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.జనవరి 25న జరిగే బహిరంగసభలో ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు అధిక సంక్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం దుబ్బాక మండల కార్యదర్శి నవీన దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ మండల నాయకులు సాజిద్ బత్తుల రాజు మెరుగు రాజు మల్లేశం లక్ష్మినర్సయ్య, సాదిక్ సంజీవ్ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జాతీయ నాయకుడి పై ఫిర్యాదు



మద్దూరు/మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ నాయకులు పసుల రామ్మూర్తి పై ఆదివారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సుందరగిరి భాస్కర్ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి స్థానిక మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ అణిచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ నాయకుడు రామ్మూర్తి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్న మాల మహానాడు నాయకులు ఏబిసిడి వర్గీకరణ ఎందుకు రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేయకూడదని దానికి వివరణ ఇవ్వకుండా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై ఆయన నాయకత్వంలో పనిచేస్తున్న రాష్ట్ర జిల్లా మండలాల నాయకులపై అణిచిత వ్యాఖ్యలు చేస్తూ చదువు రాదని పరిజ్ఞానం లేదని రాజ్యాంగ అవగాహన లేదని వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ నాయకుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దూల్మిట్ట మండల అధ్యక్షుడు నల్ల రాజేష్ మాదిగ, మండల అధికార ప్రతినిధి నాగులపల్లి సంపత్, మండల ప్రధాన కార్యదర్శి మాదాసు ప్రశాంత్, మండల సహాయ కార్యదర్శి పోతరాజు కనకయ్య, కార్యదర్శి గొల్లూరి రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి లో దొంగల బీభత్సం

కౌడిపల్లి మేజర్ న్యూస్ : కౌడిపల్లి మండల కేంద్రలో దొంగలు బీభత్సం సృష్టించారు. శుక్రవారం రాత్రి రెండు తాళ్లమేసి నా ఇండ్లలో గుర్తుతెలియని దుండగులు తాళాలు పగలగొట్టి నగదు, బంగారం వస్తువుల తో పాటు ఓ స్కూటీ అపహరించారు. గ్రామానికి చెందిన నసీరుద్దీన్ ఖాన్ ఈనెల 12వ తేదీన హైదరాబాద్ వాళ్ల తల్లిదండ్రుల వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లారు. తిరిగి శనివారం ఉదయం ఐదు గంటలకి ఇంటికి చేరుకోగానే తలుపులు తెరిచి ఉండి ఇల్లు చిందరవందరిగా ఉండడంతో ఒక్కసారి షాక్కు గురయ్యారు. బీరువాలో ఉన్న నగదు 1,58,000 ఇంట్లో ఉన్న హుండీలో సుమారు 50,000 రూపాయలు బంగారు, వెండి ఆభరణాలు, నగతో బంగారం వెండి విలువ సుమారు నాలుగు లక్షల వరకు ఉంటుందని అలాగే రామయంపేట్ మండలం నర్సింగ్ గ్రామానికి చెందిన రాజు లావణ్య దంపతులు తమ స్వగ్రామంలో ఇంటి నిర్మాణం జరుగుతుండడంతో అక్కడికి వెళ్ళగా తాళం పాలకొట్టి అందులో ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించారు. అలాగే గ్రామానికి చెందిన డాక్టర్ ప్రభాకర్ ఆసుపత్రి పక్కన పార్కు చేసిన హెూండా యాక్టివా స్కూటీని దుండగులు ఎత్తుకెళ్ళారు . దీంతో కౌడిపల్లి రామాలయం వీధి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఘటన స్థలానికి క్లూస్టిక్ చేరుకుని పరిశీలించారు. నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి చేరుకుని ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సూర్య ఎఫెక్ట్




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ట్రాన్స్ఫార్మ్ వద్ద హై వోల్టేజ్ తో ఎల్ టి కండక్టర్ కేబుల్ మంటలపై సూర్య దినపత్రిక ప్రచురించిన కథనంపై స్పందించిన గజ్వేల్ డివిజన్ విద్యుత్ అధికారి భానుప్రకాష్ అయన ఆదేశాల మేరకు ఏఇ.రాజేంద్రప్రసాద్ సిబ్బందితో కలిసి ఆదివారం 55 వోల్టేజ్ నూతన కండక్టర్ కేబుల్ బాలాజీ ఫంక్షన్ హాల్ నుండి గ్రామపంచాయతీ వరకు విద్యుత్ లైన్ వేయడం జరిగింది.

## సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు





రామచంద్రాపురం మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని లోని రాజపుష్ప గ్రీన్ డే క్లబ్ హౌస్ లో సైబర్ సెక్యూరిటీలో డిజిటల్ అరెస్ట్ పైన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సైబర్ సెక్యూరిటీ విభాగం డిఎస్పి డీఎస్పీలు సూర్య ప్రకాష్, హరికిషన్, కె వి ఎన్ ప్రసాద్ లు మరియు సంగారెడ్డి సేవర్ సెక్యూరిటీ డి.ఎస్.పి వేణుగోపాల్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాసిరకం పనులు చేర్పడితే కఠిన చర్యలు

## దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

● అందోల్లోని ప్రభుత్వ విద్యా సంస్థలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి . ● విద్య సంస్థల్లో విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి. ● వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతుంది విద్యార్థులు మరింత శ్రద్ధగా చదువుకోవాలి. ● నియోజకవర్గంలోని విద్యాసంస్థల్లో మాడ్రన్ కిచెన్ లు, డైనింగ్ హాల్ ల నిర్మాణం పనులు.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...అందోల్ నియోజకవర్గం లోని ప్రభుత్వ విద్యాసంస్థలు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాసిరకం పనులను సహించేది లేదని నాశరకం పనులు చేపడుతున్న కుత్తేదారులు అధికారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు. ఆదివారం మంత్రి దామోదర్ రాజనర్సింహ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హైదరాబాద్ నుండి నేరుగా పుల్కల్ మండలంలోని కేజీబీవీకి వెళ్లిన మంత్రి, అక్కడ చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆ తర్వాత పుల్కల్, అందోల్ మండలాల్లోని మోడల్ పాఠశాలలు , గురుకుల పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కాలేజీలను సందర్శించారు. స్కూళ్లలో నిర్మిస్తున్న మోడ్రన్ కిచెన్స్, డైనింగ్ హాల్స్ డిజిటల్ క్లాస్రూమ్స్, పేరెంట్స్ వెయిటింగ్ హాల్స్, సెక్యూరిటీ రూమ్స్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, తదితర నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. విద్యాసంస్థల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ఎక్కడైనా లోపాలు ఉన్నట్టు అధికారులు గుర్తిస్తే వెంటనే వాటిని గుత్తేదారులతో సరి చేయించాలన్నారు. నాసిరకంగా పనులు చేపట్టే గుత్తేదార్లపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వీలైనంత త్వరగా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, టీచర్లతో మంత్రి మాట్లాడారు. వారి బాగోగులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత టీచర్లదేనని మంత్రి గుర్తు చేశారు. అన్నిరకాల సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. విద్యా సంస్థలకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని, సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టీచర్లకు మంత్రి సూచించారు. అందోల్ నియోజకవర్గాన్ని ఉమెన్ ఎడ్యుకేషన్ హబ్గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటికే అనేక పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పామని, ఇటీవలే నర్సింగ్ కాలేజీ కూడా ప్రారంభించామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు వచ్చి అందోల్లో చదువుకుంటుకున్నారని, వారందరీ బాగోగులూ చూసుకోవాల్సిన బాధ్యత అందోల్ ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.త్వరలోనే కొత్త నర్సింగ్ కాలేజీ భవనం, హాస్టల్, హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.
వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున మరింత శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి సూచించారు. పుస్తకాలు, ఇతర వసతులు కావాలంటే టీచర్లను అడగాలన్నారు. సబ్జెక్ట్లో సందేహాలు ఉంటే వెంటనే టీచర్లను అడిగి తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. . టీచర్లు ఎక్కువసేపు పిల్లలతో ఉండాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని మంత్రి సూచించారు. పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్నారు. భోజనం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ప్రభుత్వం రూపొందించిన నూతన మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు ప్రతిరోజు అందించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్ ,కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా ప్రకారం అవకాశాలు దక్కాల్సిందే



– తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత– ఆర్ట్స్ కళాశాల వేదికగా క్యాలెండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి మేజర్ న్యూస్...జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు,పదోన్నతులలో బీసీలకు సముచితమైన స్థానం దక్కేవరకూ పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత అన్నారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి తెలంగాణ బిసి అధ్యాపకుల సంఘం రాష్ట్ర నూతన సంవత్సర క్యాలెండర్, స్టిక్కర్ ను ఆయన ఆవిష్కరించారు. ఆర్ట్స్ కళాశాలకు ఎంతో చారిత్రాత్మకమైన నేపథ్యం ఉందని..ఎన్నో ఉద్యమాలకు ఈ కళాశాల వేదికగా నిలిచిందని.. అందుకే తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలనే సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్ట్స్ కాలేజీ వేదికగా ఆవిష్కరించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో తెలంగాణ బిసి అధ్యాపకుల సంఘం తరపున బీసీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం మరిన్ని పోరాటాలు చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ఇందుకోసం ఒక స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. త్వరలోనే తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం యొక్క జిల్లా,డివిజన్,మండల స్థాయి కమిటీల్లో మార్పులు,చేర్పులతో పాటు నూతన కమిటీల నియామకం ఉంటుందన్నారు. కమిటీల నియామక తంతు పూర్తయిన తర్వాత బీసీ ఉద్యోగుల సమస్యలతో పాటు ఇతరత్రా వాటిపై దృష్టి పెడతామన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విఠల్,ఉపాధ్యక్షులు డా.వాసరవేణి, పరశురాములు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.మండలోజు నరసింహస్వామి,గంధ్యాడపు సంతోష్ కుమార్,బి.శేఖర్,శంకర్, మచ్చేందర్,ఈశ్వర్,కృష్ణ,రాష్ట్ర కార్యాలయ సిబ్బంది రాజేందర్, ఇంటర్,డిగ్రీ,పాలిటెక్నిక్,సోషల్ వెల్ఫేర్ గురుకులాల మైనారిటీ వెల్ఫేర్ మొదలైన ప్రభుత్వ,ప్రైవేటు, కాంట్రాక్టు ఔట్సోర్సు సిబ్బంది, ఆయా కళాశాలల్లో బోధించే అధ్యాపకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పుల్కల్ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పుల్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991 బి 92 పదో తరగతి చదివిన విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి చౌటకూర్ మండల మాజీ విద్యాధికారి కృష్ణారెడ్డి తో పాటు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మండల విద్యాధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కుటుంబాల ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే అది విద్యతోనే సాధ్యమవుతుందని దీనికి నిదర్శనమే ఇక్కడున్న విద్యార్థుల కుటుంబాలను స్వయంగా తాను చూసాను అన్నారు. మీ కంటే పై చదువులను మీ పిల్లలను చదివించాలని సూచించారు. ఉపాధ్యాయులు కేవలం తరగతి గదికే పరిమితం అవుతారని.. తల్లిదండ్రుల పర్యవేక్షణలో లోపం ఉంటే దాని ప్రభావం ఆ కుటుంబం పై పడుతుందన్నారు. ప్రధానంగా అప్పటి విద్యాసంస్థలు.. నేటి విద్యాలయాల పరిస్థితులను ఒకసారి పరిశీలిస్తే గతకంలో తరగతి గదుల కొత్త తో పాటు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ అనుకున్న లక్ష్యాలను



సాధించేందుకు విద్య హక్కుల పట్ల కొంచెం కఠినంగా వ్యవహరించిన మాట వాస్తవమే అన్నారు. మా వల్ల ఎప్పుడు నష్టం జరగకూడదని.. అలాంటి అభిప్రాయం ఏ ఉపాధ్యాయుడికి ఉండదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. 32 సంవత్సరాల తర్వాత ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అనేది సాహసం తో కూడుకున్నది అయినప్పటికీ 19 మందిలో 80 మందిని ఒకచోటకు చేర్చడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించి మేమంటోలను అందజేశారు. విద్యార్థుల కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన...

### చేసిన ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు సాయి అంబికా కాలనీలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పంచతత్వ పార్కును స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగంగారెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం 16వ వార్డు పరిధిలోని నర్రెగూడెం ఇండస్ వ్యాలీ కాలనీలో 45 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు

### బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : ఆందోల్ నియోజకవర్గంలోని రేగోడ్ మండల్ గ్రామంలో ఆదివారం చెన్నయ్య గారి నర్సింలు మాజీ సర్పంచ్ స్మారకార్థం క్రికెట్ టోర్నీ 3 సిజన్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి క్రికెట్ మ్యాచ్ లో విజేతలుగా గెలిచిన వారికి ప్రైజ్ మనీ మరియు బహుమతులను ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించాలి వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్ యాదగిరి మాజీ జెడ్పిటిసి దిగంబర్ రావు రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

### -ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ

బెజ్జంకి,సూర్యన్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్



చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన ఆయన జన్మదిన వేడుకల్లో పులి కృష్ణ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులికృష్ణ ప్రతి నాయకుడు,కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం గాగిల్లాపూర్ గ్రామంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య,నాయకులు మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, వినయ్,మల్లికార్జున్,మాధవ్ రావు,రంగోని రాజు,ఎర్రల రాజు,శంకర్,పులి శ్రీనివాస్, సంతోష్,రమేష్,రవీందర్ రెడ్డి, రాజు,శ్రీధర్,పర్శరాము తదితరులు పాల్గొన్నారు.